వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 02 నవంబర్ 2023

ఆమూరి భరత్‌కు పీహెచ్‌డీలో డాక్టరేట్

కడప వైద్య విభాగం, నవంబరు 1, ప్రభాతవార్త



క్యాబేజీ పంటల ఆకు కూరలను ఆశించే కీటకాల తెగుళ్లకు వ్యతిరేకంగా ఏంటోమోఫా దోజీనిక్ నెమటోడుల జీవసామర్థత అనేదానిపై మూడు సంవత్సరాలు ఆమూరి భరత్ చేసిన పరిశోధనలకు గాను విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఎమ్మెస్సీ పీహెచ్‌డీ అదే కాలేజీలో చదివారు. కష్టపడి చదవడం ద్వారా మూడు సంవత్సరాలకే డాక్టరేట్ సాధించడం ఆనందంగా ఉందని నాకు సహకారం అందించిన వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లకు కృతజ్ఞతలు తెలిపారు. తన కుమారుడు భరత్ పట్టుదలతో చదివి డాక్టరేట్ సాధించడం ఆనందంగా ఉందని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు తెలిపారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంలోని ప్లాంట్ క్యారంటైన్ నందు టెక్నికల్ ఆఫీసర్‌గా కలకత్తాలో ఉద్యోగోన్నతి పొందారని తెలిపారు.

భగవద్గీత పఠన పోటీలలో బహుమతి పొందిన విద్యార్థి త్రిషత

ప్రొద్దుటూరు అర్బన్ నవంబర్ 1

స్థానిక గురువయ్య తోట వీధిలో గల శ్రీ రాజు హైస్కూల్‌లో మూడవ తరగతి విద్యార్థిని త్రిషత నవంబర్ నెల 29వ తేదీ నిర్వహించిన భగవద్గీత పఠన పోటీల్లో రెండవ బహుమతి సాధించిందని స్కూల్ చైర్మెన్ ఎవి రాజేష్, కరస్పాన్డెంట్ యం. సుధాకర్ తెలిపారు. గెలుపొందిన విద్యార్థినిని వారు అభినందిం చారు. ఈ విజయానికి కారణమైన తెలుగు పండితులు జగ్గయ్య, ప్రధానోపాధ్యాయురాలు టెస్సి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేద్దాం

కలెక్టర్ గిరీషాపిఎస్, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి, నవంబర్ 1 ప్రభాతవార్త :

ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధనకు అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని ఆయన స్ఫూర్తితో జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అంకితభావంతో కృషి చేద్దామని కలెక్టర్ గిరీషపిఎస్ తెలిపారు. బుధవారం రాయచోటిలోని పోలీస్‌పెరెడ్ మైదానంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ గిరీషాపిఎస్ జిల్లా కలెక్టరేట్‌లో పొటి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, జాతీయజెండాను ఆవిష్క రించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మెన్ అమరనాథ్‌రెడ్డి, ఎస్‌పి బి.క్రిష్ణారావు, మున్సిపల్ చైర్మెన్ ఫయాజ్‌బాషా పాల్గొన్నారు. కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా నేడు తెలుగు ప్రజలు తలెత్తుకొని జీవిస్తున్నారంటే పొట్టి శ్రీరాములు చేసిన త్యాగఫలమే అన్నారు. ఆయనచేసిన ఆమరణ నిరాహారదీక్ష చేసిఆత్మార్పణ అనంతరం 1956 నవంబర్1న భాష ప్రాతిపదికన ఏర్పాటైన మొదటి రాష్ట్రంగా ఆంధ్రరాష్ట్రం అవతరిం చింది. మన సంస్కృతిని మన పూర్వీకులు మనకు ఇచ్చిన గౌరవాన్ని కొనసాగించడానికి తెలుగు ప్రముఖులను స్మరించుకోవడానికి తెలుగు మాట్లాడే రాష్ట్రాలతో పాటు ప్రపంచంలో ఉన్న తెలుగు ప్రజలందరూ అమరజవి త్యాగనిరతికి రుణపడి ఉన్నామన్నారు. దేశం, రాష్ట్రం కోసం త్యాగం చేసిన మహనీయుల కృషి ఫలితాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అన్న మహనీయుల స్ఫూర్తితో గ్రామ స్వరాజ్యసాధన దిశగా ముఖ్యమంత్రి సచివాలయ వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందడుగు వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ అనంతరం తెలుగుబాషా ప్రయోక్త రాష్ట్రం ఏర్పడింది. మాతృబాష తల్లి లాంటిది. తెలుగుబాష ఔన్యత్యాన్ని కాపాడుకోవడం మనందరి కర్తవ్యం, మన రాష్ట్రాన్ని, మన సంస్కృతిని బాషను గౌరవించు కోవాలన్నారు. అట్టడుగు పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, అభివృద్ధికి దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. జడ్పిచైర్మెన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలుగువారిని కూడా మదరాశిలుగా పరిగణించేవారని తెలుగు బాష మాట్లాడే ప్రజలందరనూ ఒకే ప్రాంతంలో ఉండాలని ఆంధ్రరాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు 58రోజులు నిరాహరదీక్ష చేపట్టి అమరులయ్యారన్నారు. ఎంతోమంది మహనీయుల త్యాగఫలమే నేడు మనం అనుభవిస్తున్న ఆంధ్రరాష్ట్రం అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 13జిల్లాలను 26జిల్లాలుగా విభజిం చారు. అన్నమయ్యపేరుతో అన్నమయ్యజిల్లాను ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. దేశానికి మనరాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోందన్నారు. కార్యక్రమం పోలీస్‌పెరేడ్‌లో రాయచోటి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు వేసిన నృత్యాలు అలరించాయి. జాతీయ గీతాలాపనతో వేడుకలను ముగించారు. ఈ వేడుకల్లో అడిషనల్ ఎస్‌పి రాజకుమార్, డిఆర్‌ఓ సత్యనారాయణ, ఆర్డీఓ రంగస్వామి, డిఈఓ శ్రీరామ్ పురుషోత్తం, వివిధశాఖ జిల్ల అధికారులు, పోలీస్ అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రజల్లోకి ధైర్యంగా వెళ్తున్నాం

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాష

కడప నవంబర్ 1, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందించడం జరుగుతోందని, అందించిన సంక్షేమ పథకా లతో ప్రజల్లోకి ధైర్యంగా వెళ్తున్నామని ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి అంజాద్ బాష అన్నారు. బుధవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా...23వ డివిజన్ టి.విజయలక్ష్మి కార్పొ రేటర్, ఇంచార్జ్ టి. రవీంద్ర రెడ్డి (ఐస్ క్రీమ్ రవి రెడ్డి) ఆధ్వర్యంలో నాగరాజు పేట ఐస్ క్రీం రవి అంగడి దగ్గర నుండి ప్రారంభించి పలు వీధులు, ప్రాంతా లను సందర్శించారు. 141 వరోజైన గడప గడపకు మన ప్రభుత్వం'' కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా కు 23 డివిజన్ పరిధిలోని కాలనీవాసులు, అభిమానులు, నగర ప్రజానీకం, మహిళలు పూల మాలలతో, బాణసంచాతో ఘనంగా సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని అడిగి తెలుసుకున్నారు... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసా లన్నింటినీ తిరిగారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డులోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ది సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి పేదల కష్టాలు తెలుసుకొని వారి సంక్షేమం కొరకు నవరత్నాల పథకాలను ప్రవేశపెట్టి ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా అమలు చేస్తున్నారన్నారు. దేశంలో ఇన్ని రాష్ట్రాలు ఉన్నా ఇంత గొప్పగా పేదల గురించి ఆలోచించి సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. సంవత్సరంలో ప్రతినెల క్యాలెండర్ పద్ధతిలో సంక్షేమ పథ కాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా నూతన సచివాలయ వ్యవస్థను తీసుకుని వచ్చి వాలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలను ఇంటి ముంగిటకు చేర్చామన్నారు. గత ప్రభుత్వాలు అవ్వతాతల గురించి ఆలోచన చేయలేదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవ్వ తాత ముఖంలో చిరునవ్వు చూడాలని ప్రతినెల ఒకటో తేదీ ఉదయాన్నే తెల్లవారుజామునే ఇంటి తలుపుతట్టి వృద్ధాప్య పెన్షన్ అందజేస్తున్నామని తెలిపారు. అర్హత ఉండి ఇంకా ఎవరైనా సంక్షేమ పథకాలు కోల్పోయి ఉంటే వారికోసం జగనన్నకు చెబుతాం కార్యక్రమాన్ని నిర్వహించి తిరిగి వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. కడప నగర అభివృద్ధికి వేల కోట్లు ఖర్చు వేసి మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో రూ 40 లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజీలు అభివృద్ధి చేస్తున్నా మన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ ప్రభుత్వాలు అందించనంతగా పేద ప్రజలకు 31 లక్షల పైగా పేదప్రజలకు ఇంటి పట్టాలిచ్చి 1,80,000 రూపాయలతో ఇల్లు నిర్మించి పేదల కలలను సాకారం చేస్తున్నామన్నారు. కడప నగరంలోని 125 ఎకరాలు భూమిని కొనుగోలు చేసి లేఅవుట్ వేసి పేదలకు 25 వేలకు పైగా ఇంటి స్థలాలు పంపిణీ చేశామన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి నిండు దీవెనలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు కార్పొరేటర్ 23 డివిజన్ టి.విజయలక్ష్మి కార్పొరేటర్, ఇంచార్జ్ టి.రవీంద్ర రెడ్డి (ఐస్ క్రీమ్ రవి రెడ్డి) , సీనియర్ నాయకులు ఆజ్జల్ ఖాన్, సుభాన్ బాషా, నగర అధ్యక్షులు నారపు రెడ్డి సుబ్బా రెడ్డి, ఈస్ట్ జోన్ అధ్యక్షులు తోట కృష్ణ మార్కెట్ యార్డు చైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, కార్పొరేటర్ షేక్ మహమ్మద్ షఫీ, నాయకులు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, బిహెచ్ రహీం, బాదుల్లా, మల్లా రెడ్డి, అహమ్మద్, ఎస్. లక్ష్మీ నారాయణ, ఛోటు, మహిళా నాయకురాల్లు టి. వెంకట సుబ్బమ్మ, పత్తి రాజేశ్వరి, మూలే సరస్వతి, కృష్ణవేణి, నారాయణమ్మ, సుశీల, సచివా లయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు

తెలుగు రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ విజయ్‌రామరాజు

కడప నవంబర్ 1, ప్రభాతవార్త

తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలిపి, ప్రత్యేకంగా తెలుగు రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులు అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు అని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ వి.విజయ్ రామరాజు హాజరవ్వగా.. అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్లు ప్రత్యూష, కౌసర్ భానులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఈ రోజు నిజమైన పండుగ రోజు అన్నారు. త్యాగధనుల చరిత్రను స్మరించుకుంటూ.. భవిష్యత్తుకు దిశానిర్దేశాలు ఎంచుకోవటానికి నవంబర్ ఒకటవ తేదీ ఒక గొప్ప అవకాశం అన్నారు. అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు త్యాగ ఫలితమే.. ఈ రోజు మన తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలిపిందని పేర్కొన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన కారణభూతుడయ్యారన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధనకై ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన గొప్ప వ్యక్తి అన్నారు. ప్రస్తుతం ఒక్క ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావ దినోత్సవమే కాకుండా.. తెలుగు రాష్ట్రాలు మొత్తం అమరజీవి త్యాగ నిరతికి ఋణపడి వున్నాయన్నారు. అమరజీవి పొట్టిశ్రీరాములు స్ఫూర్తితో.. తెలుగు జాతి నిండు గౌరవంతో పాటు.. మన రాష్ట్రంలో ప్రస్ఫుటంగా అభివృద్ధి కనిపించాలన్న లక్ష్యంతో ముం దుకు సాగాలన్నారు. రాష్ట్రం, జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందడుగు వేసేందుకు మనమందరం కృషి చేయా లన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ.. తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేందుకు పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ చేసిన ఈ రోజును మనం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. ఉన్నత విద్యావం తులు అయిన పొట్టి శ్రీరాములు స్వాతంత్ర్య ఉద్యమంలో కూడా ప్రధాన భూమిక పోషించారన్నారు. ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన ఆయన అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, వారి సమాన హక్కుల కోసం ఎంతో కృషి చేశారన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని పెంచుతూ.. వారి అభివృద్ధికి బాటలు వేస్తూ.. నవంబర్ 1వ తేదీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించడం హర్షణీయం అన్నారు.

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

కలెక్టరేట్ ప్రాంగణంలో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలో భాగంగా కలెక్టర్ విజయ్ రామరాజు, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ జాతీయ పతా కాన్ని ఆవిష్కరించి గౌరవ వంద నం సమర్పించారు. ఈ సందర్భంగా వారు పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అంతకు ముందు జాతీయ గీతాలాపన, ఏఆర్ డిఎస్పీ బి. రమణయ్య, ఆర్ఐ వీరేష్ నేతృత్వంలో పోలీసులచే గౌరవవందనం స్వీకరించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో విజయ్‌కుమార్, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ లోని అన్ని సెక్షన్ల అధికారులు, పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించిన యల్లటూరు శ్రీనివాసరాజు

రాయచోటి నవంబర్ 1, ప్రభాతవార్త

ఉమ్మడి కడప జిల్లా రాజంపేట యల్లటూరు భవన్ నందు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించిన జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారు రాజీలేని పోరాటం చేసి తన ప్రాణాలు అర్పించి ఆంధ్ర రాష్ట్రాన్ని అవతరించేలా చేశారని అన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు లాంటి వారు 11 మంది ఉంటే ఒక సంవత్సరం లోపల మన దేశానికి స్వాతంత్రం తెచ్చేవారని గాంధీ గారు అన్నారంటే ఆయన అకుంఠిత దీక్ష, పోరాట తత్వం ఎలాంటిదో తెలుస్తుంది అని అన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్ర ఏర్పాటుపై త్యాగాలు చేసిన ఎందరో మహనీయులను గుర్తు చేసుకుంటూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఈ రాక్షస పాలన నుండి విముక్తి కల్పించేందుకు ప్రజలు ముందడుగు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శింగంశెట్టి నరేంద్ర, మాజీ జెడ్పిటిసి యల్లటూరు శివరామరాజు,పి.వి.ఆర్ కుమార్, నాసిర్ ఖాన్, పత్తి నారాయణ, మౌలా, తోట సురేష్, చిట్టే భాస్కర్, భీమినేని రమేష్, అప్రోజ్, సుబ్బరాజు మరియు సాయి రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయాల్లో కొరవడిన పర్యవేక్షణ

ఖాజీపేట నవంబర్ 1, ప్రభాతవార్త

ఖాజీపేట మండలంలో గ్రామ సచివాలయాల్లో పర్యవేక్షణ కరువైంది. ఖాజీపేట మండలం పుల్లూరు సచివాలయంలో సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. పుల్లూరు సచివాలయంలో 10 గంటలకు డ్యూటీ అయితే కనీసం 11 గంటలకు కూడా సిబ్బంది ఎవరూ రాలేదు. గతంలో ఆగస్టు 15వ తేదీ జండా వందన కార్యక్రమానికి హాజరుకాని సిబ్బంది మీద పుల్లూరు గ్రామపంచాయతీ సర్పంచ్ ఏకంగా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అయినా సిబ్బందిలో ఎటువంటి మార్పు లేదు. ఈ పరిస్థితి ఒక్క పుల్లూరు సచివాలయానికి పరిమితం అనుకుంటే పొరపాటే మండలంలోని అన్ని సచివాలయాల్లో దాదాపు ఇదే పరిస్థితి నెలకొంది. ఖాజీపేట సచివాలయం1, సచివాలయం2 లో పరిస్థితి మరి దారుణంగా ఉంది. ఫీల్డ్ వర్క్ అని చెప్పడం సిబ్బంది వ్యక్తిగత పనులు చూసుకోవడం పరిపాటిగా మారింది. గతంలో రావులపల్లె సచివాలయంలో సచివాలయ ఉద్యోగస్తులు 11 గంటలైనా హాజరు కాకపోవడంపై అధికారుల దృష్టికి వెళ్లిన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో సచివాల సిబ్బంది మమ్మల్ని ఎవరేం చేస్తారులే అన్న చందంగా తయారయ్యారు. ఈ విషయమై పంచాయతీ సెక్రెటరీని ఫోన్లో వివరణ కోరగా సచివాలయంలో పనిచేసే ఉద్యోగి పెళ్లికి హాజరయ్యామని ఒక గంటలో వస్తామని తెలిపారు. పుల్లూరు సచివాలయనికి వివిధ రకమైన పనుల కోసం వచ్చిన ప్రజలు సచివాలయంలో ఎవరూ లేకపోవడం ఏంటి అందరూ పెళ్లికి పోతే మా పనులు ఎవరు చేస్తారు అని గుసగుసలాడుతూ వెనుతిరిగారు. ఈ విషయంపై వార్త ప్రతినిధి ఎంపీడీవో ని ఫోన్ ద్వారా సంప్రదించగా నాకు విషయం తెలియదు కనుక్కుంటామని చెప్పారు. ఉన్నతాధికారులు సచివాలయ సిబ్బంది పైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

– రూ.10.15లక్షలు నగదు, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం
– వివరాలు వెల్లడించిన టుటౌన్ సీఐ తబ్రేజ్

కడప క్రైం, నవంబరు 1, ప్రభాతవార్త

శ్రీలంక-అఫ్గనిస్తాన్ జట్ల మధ్య జరుగుతున్న క్రికెట్ మ్యాచ్‌లో బెట్టింగ్‌కు పాల్పడి ఏడుగురు ముఠా అరెస్టు చేసినట్లు టుటౌన్ సీఐ తబ్రేజ్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.10.15లక్షలు నగదు, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. స్థానిక టుటౌన్ పోలీసు స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ వివరాలు వెల్లడించారు. కడప డీఎస్పీ ఎండీ షరీఫ్‌కు రాబడిన సమాచారం మేరకు బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు తెలియడంతో తన ఆధ్వర్యంలో ఎస్సైలు జయరాములు, సంజీవరాయుడు, ఏఎస్సై భాస్కర్, వారి సిబ్బంది స్థానిక అల్మాస్‌పేటలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద గత నెల 30వ తేదీ అఫ్గనిస్తాన్-శ్రీలంక జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో జరిగిన లావాదేవీలలో నగదు పంచుకుంటుండగా దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో నీలాపురం చాంద్‌బాషా, సయ్యద్ అలీ, సాయినాథం వెంకట సుబ్బయ్య, సయ్యద్ చాంద్‌బాషా, షేక్ జాఫర్ హుసేన్, షేక్ హబీబుల్లా, సయ్యద్ అఫ్రోజ్ బాషా అనే ఏడుగురిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ప్రొద్దుటూరుకు చెందిన నిషార్ బాషా, ఫరూక్ అనే ఇరువురు పరారీలో ఉన్నారని త్వరలో వారిని కూడా పట్టుకుంటామని సీఐ ఈ సందర్భంగా తెలిపారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ ప్రజలకు ప్రయోజనకరం
ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి
2లో

జగన్ ప్రభుత్వానికి పతనం ఖాయం
2లో

చంద్రబాబుకు బెయిల్ రావడంతో శివాలయంలో ప్రత్యేక పూజలు

కడప వైద్య విభాగం, నవంబరు 1, ప్రభాతవార్త:

మాజీ సీఎం, తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు బెయిల్ రావడంతో టీడీపీ నాయకులు నగరంలోని మృత్యుంజయ కుంట శివాల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 11వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెదేపా అధికారికి తిరిగి రావాలని మాజీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, టీడీపీ కార్పొరేటర్ ఉమాదేవి, సీనియర్ నాయకులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మీరెడ్డి, మదన్ మోహన్‌రెడ్డి ప్రజలను కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ ఓబుల్‌రెడ్డి, జయరామిరెడ్డి, డివిజన్ ఇన్‌ఛార్జి దేరంగుల శివ, సిద్దయ్య, సుబ్బయ్య, ఏలియా, నగేష్ శెట్టి, మామిళ్ల శివ, నాసర్ అలీ, నబీకోట శీను, లావణ్య, ఉమాదేవి, మల్లేశ్వరి, మీనాక్షి అరుణ, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వానికి పతనం ఖాయం

కడప వైద్యవిభాగం, నవంబరు 1, ప్రభాతవార్త:

ప్రజల్లో చంద్రబాబుకు వస్తున్న ఆదరణ చూస్తుంటే జగన్‌మోహన్ రెడ్డి ప్రభు త్వం పతనం ఖాయమని తెదేపా కడప మాజీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్. అమీర్‌బాబు, తెదేపా సీనియర్ నాయకులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి, మాజీ సింగల్‌విండో అధ్యక్షులు మన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం కడప నగరంలోని 14వ డివిజన్ ఇన్‌ఛార్జి ఆమూరి బాలదాసు ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన వల్ల రాష్ట్రంలో రైతాంగం కుదేలవు తోందన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి లో నడవాలని ముందస్తు ప్రణాళికను చేపట్టారన్నారు. వృద్ధులకు, వికలాం గులకు, వితంతువులకు పెన్షన్ పథకాలను తెలిపారు. 14వ డివిజన్ ప్రకాష్‌నగర్ లో ఎక్కువ మంది పేదలు నివసిస్తారని ఇక్కడ వర్షం వస్తే అండర్ గ్రౌండ్ ఉప్పొంగి ఇళ్లలోకి నీరు వస్తూ ఇబ్బందులకు గురవుతున్నారని సమస్యను పరిష్క రించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొండా సుబ్బయ్య, అడ్వకేట్ శంకర్ రెడ్డి, ఓబుల్‌రెడ్డి, జయరాంరెడ్డి, చిప్పగిరి శీను, అశోక్, ఏసన్న, నాగేంద్ర నాయుడు, శేషయ్య నాయుడు, మురళీకృష్ణ, శంకరయ్య, రాజు, విద్యాసాగర్, గంగులయ్య, అనిల్, వంశీ, భరత్, ప్రవీణ్, సుబ్బరాయుడు, మనోహర్, చైత న్య, మహిళా నాయకులు స్వర్ణలత, నిర్మల, ఉమాదేవి, మల్లేశ్వరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్ కరపత్రాలు విడుదల

కడప ఎడ్యుకేషన్, నవంబరు, ప్రభాతవార్త

కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం 8న రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్ జయప్రదం చేయాలని విద్యార్థి యువజన నాయకులు పిలుపునిచ్చారు. బంద్ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భం గా పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వి.శివకుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.వలరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్. రాజేంద్ర ప్రసాద్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.దస్తగిరి, ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా కార్యదర్శి ఓ.నాగేంద్రబాబు, ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు ఎం.బాబు మాట్లాడుతూ అనేక త్యాగాలతో విద్యార్థి యువజన నాయకుల 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీనిని మోదీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ జరుగుతున్న పోరాటం నవంబరు 8 నాటికి వెయ్యి రోజులు అవుతున్న సందర్భంగా వామ పక్ష విద్యార్థి యువజన సంఘాల ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొనడంతో పాటు నవంబరు 8వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్‌కు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నగర అధ్యక్షుడు ఓబులేసు, ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శులు నాగేంద్ర, మైనుద్దీన్, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి శివ, పీడీఎస్‌యూ నగర సహాయ కార్యదర్శి శ్రీనాథ్ పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న మెస్ ఛార్జీలు విడుదల చేయాలి

కడప ఎడ్యుకేషన్, నవంబరు, ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థు లకు ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న మెస్ ఛార్జీలు విడుదల చేయాలని మెస్ బిల్లులు ఇవ్వకుండా సామాజిక న్యాయం పేరుతో బస్సు యాత్ర చేయడం అన్యాయమని ప్రొగ్రెస్సివ్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కార్య దర్శి కొమ్మలపాటి సుబ్బరాయుడు ప్రభుత్వానిన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీ, గురుకుల వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు 5 నెలలుగా మెస్ ఛార్జీలు అంద లేదన్నారు. నిత్యావసర సరుకులు ధరలు రోజు రోజుకు పెరిగి పోవడంతో హాస్టల్ వెల్ఫేర్ అధికారులకు హాస్టళ్లు నెట్టుకొని రావడం భారంగా ఉందని వార్డెన్లు తమ దృష్టికి తెచ్చారన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు నాగేంద్ర, శ్రీనివాసులు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

కడప వైద్యవిభాగం, నవంబరు, ప్రభాతవార్త

తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని తమిళుల పెత్తనం మన కొద్దని 58 రోజులు నిరా హారదీక్ష చేసి అసువులు బాసిన త్యాగమూర్తి పొట్టి శ్రీరాములు అని ఆయన మరణంతో నాటి కేంద్ర ప్రభుత్వం ఆ నాటి ప్రధాని నెహ్రూ నాయ కత్వంలో తెలుగు వారి కోసం కోస్తా, రాయలసీమ జిల్లాలను కలిపి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని కాపాడి అసువులు బాసి తెలుగు వారి మనసులో అమరజీవిగా చిరస్మరనీయుడైనాడని సంఘ ప్రధాన కార్యదర్శి రామమూర్తి నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగమునిరెడ్డి కొనియాడారు. కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు పాల్గొని పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

టీవీకే సంఘ నాయకులకు ఆత్మీయ సత్కారం

కడప వైద్యవిభాగం, నవంబరు, ప్రభాతవార్త

తొగట వీర క్షత్రియ సంఘం రాష్ట్ర కమిటీలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన బొల్లు సోమ శేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రమాణ స్వీకారం చేసిన బొమ్మిశెట్టి చంద్రశేఖర్‌కు తొగటవీర క్షత్రియ కుల బంధువులు చౌడం సూరి బాబు, గాలి రవిప్రకాష్ ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పు శంకర్ హాజరై బొల్లు సోమశేఖర్, బొమ్మిశెట్టి చంద్రశేఖర్‌లను సత్కరించారు. కార్యక్రమంలో కుల బాంధవులు కుల బాంధవులు రవిప్రకాష్, ఉమ్మడిశెట్టి సుబ్రమణ్యం, కొయ్యగూర కొండయ్య, బి. వేణు, గంజికుంట కృష్ణ, శ్రీనివాసులు, పృద్వీ, గోవింద్, శ్రీకాంత్, గాలి రామాంజనేయులు, కొరముట్ల శివ, సంగీనాథం రామసుబ్బయ్య, ఓబులేసు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

కడప వైద్యవిభాగం, నవంబరు, ప్రభాతవార్త

తెలుగు రాష్ట్ర ప్రజల కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆయనను మరువలేమని తెదేపా కడప నియోజకవర్గం మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు అన్నారు. బుధవారం సాయంత్రం వారి కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కడప నగర టీడీపీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, అబ్దుల్ రాయల్ కరీముల్లా, మైనార్టీ నాయకులు నాసర్ అలీ, నూర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

పింఛను విషయంలో ఉద్యోగులకు తీరని ద్రోహం

ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్ నవంబర్ 1, ప్రభాతవార్త

తాము అధికారంలోకి రాగానే ఉద్యోగులకు పాత పింఛను పథకం అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు జిపిఎస్ అనే నిరర్థక పింఛను పథకాన్ని ఉద్యోగులపై బలవంతంగా రుద్ది ముఖ్యమంత్రి తీరని ద్రోహం చేశారని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిపిఎస్ పింఛను పథకం జీవో విడుదలపై ఆయన ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. ఉద్యోగులను మోసం చేసి వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వని పింఛను పథకాన్ని వారి ఆమోదం లేకున్నా ఇవ్వడం దారుణం అన్నారు. ఉద్యోగుల నుండి వ్యతిరేకత వస్తున్న ఆ విషయాన్ని పట్టించుకోకుండా జిపిఎస్ ఉత్తర్వులు ఇవ్వడం ప్రభుత్వ అహంకారానికి నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు సాధించుకున్న గ్రాట్యూటీ, ఫ్యామిలీ పింఛను సౌక ర్యాలను కాలరాస్తూ కేవలం ప్రభుత్వం స్వార్థం కోసమే జిపిఎస్ అమలు చేయడం ఆమోదయోగ్యం కాదన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నిరంకుశత్వానికి తావు లేదని, ప్రస్తుతం చేతిలో అధికారం ఉందన్న కారణంతో ఉద్యోగుల హక్కులను కాల రాస్తున్నారని, త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఉద్యోగుల సత్తా ఏమిటో తెలుస్తుందని ఆయన హెచ్చరించారు.

జాతీయస్థాయికి ఎంపికైన మొహమ్మద్ బాషాకు అభినందనలు

మైదుకూరు నవంబర్ 1, ప్రభాతవార్త

చదువుకు, క్రీడలకు పేదరికం అడ్డుకాదని నిరూపించాడు మొహమ్మద్ బాషా, మైదుకూరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న మొహమ్మద్ బాషా తల్లితండ్రులు పేదవారు, పూటకు కూడా గడవని స్థితిలో పిల్లలను గవర్నమెంట్ పాఠశాలలో చేర్పించారు. ఇలాంటి పరిస్థితు లల్లో మొహమ్మద్ బాషా జిల్లాలో జరిగిన ఆటల పోటీల్లో పాల్గొని జిల్లాస్థాయిలో గెలిచి, రాష్ట్రస్థాయిలో గెలుచి తరువాత దేశ స్థాయిలో గెలిచి తరు వాత జాతీయ స్థాయిలో ఆడబోతున్నాడు. థాయిలాండ్‌లో జరిగే అంతర్జాతీయ స్థాయి జంప్ రోప్ క్రీడల్లో ఎంపికై పాల్గొన బోతున్న సందర్భంగా బుధవారం మైదుకూరు జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో అతడిని మైదు కూరు ముస్లింల సోదరుల తరుపున అభినంధించి వారికి **50వేల రూపాయల నగదును మైదుకూరు అర్బన్**

సర్కిల్ ఇన్ స్పెక్టర్ మస్తాన్ చేతుల మీదుగా అందిచడం జరిగింది. అనంతరం ముస్లిం సోదరులు మాట్లాడుతూ మొహమ్మద్ బాషా అంతర్జాతీయ స్థాయిలో పథకం సాదించాలని తల్లిదండ్రులకే కాకుండా అతను చదివిన పాఠశాలకు రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు సాధించాలని ఆకాంక్షించారు, విద్యార్థులు అన్నింటా నైపుణ్యం సాధించాలని తెలిపారు. అర్బన్ సి.ఐ మస్తాన్ మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తూ అంతర్జాతీయ స్థాయిలో ఆడబోతున్న మొహమ్మద్ బాషాకు పోలీసు డిపార్ట్మెంట్ తరుపున ఎల్ల వేళల అండగా ఉంటామని ప్రతిఒక్కరు చదువు తో పాటు క్రీడల్లో రాణించిన వారికి మా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమములో న్యాయవాది అబ్దుల్లా, యాకూబ్ హుస్సేన్, ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఎస్.ఐ మద్దిలేటి, రమణ స్టేట్ టీచర్స్ యూనియన్ వెంకటసుబ్బయ్య, పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

అమరజీవి త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రం

ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్ నవంబర్ 1, ప్రభాతవార్త

అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవా ధ్యక్షులు ఒంటేరు శ్రీని వాసులరెడ్డి పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినోత్సవ సందర్భంగా బుధవారం సాయంత్రం రాజబాట వీధి సమీ పంలో గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి , జిల్లా రచయితల సంఘం కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ప్రకాశం జిల్లా కనిగిరిలో పుట్టి, పెరిగిన శ్రీరాములు రైల్వే శాఖలో పని చేశారన్నారు. పాతికేళ్ల వయసులోనే కుమారుడిని,అర్ధాంగిని పోగొట్టుకొని మళ్లీ వివాహం చేసుకోకుండా గాంధీ మార్గాన్ని అనుసరిస్తూ సబర్మతి ఆశ్రమంలో కొంతకాలం ఉన్నారన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ పంజగల మధు సూదన్ బాబు, డాక్టర్ నల్లం నాగేశ్వరరావు , వల్లెపు శ్రీనివాసులు ,ఉపాధ్యాయులు వల్లపురెడ్డి సూరారెడ్డి, ఎడవల్లి రమణయ్య, నందికుంట రామ గోవిందురెడ్డి , ఎడవల్లి హరి పాల్గొన్నారు.

అధికారి పార్టీ ఆగడాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులా? : టిడిపి

ప్రొద్దుటూరు అర్బన్ నవంబర్ 1, ప్రభాతవార్త

ప్రతిపక్ష టీడీపీ పార్టీలో ఉంటూ నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి అన్యాయాలు అక్రమాలపై తన గళాన్ని వినిపిస్తూన్నాడని,అలాంటి ప్రవీణ్ పై అక్రమంగా కేసులు నమోదు చేసి అరెస్టు చేయించిన సందర్భాలు లేకపోలేదని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జెబిఉల్లా అన్నారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల క్రితం బెనర్జీ పై జరిగిన హత్యాయత్నం దాడి కేసులో ప్రవీణ్ పాత్ర ఉందంటూ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపణలు గుప్పించటం సమంజసం కాదన్నారు. గతంలో బెనర్జీ పలువురు వైసీపీ నాయకులని బెదిరించిన నేపథ్యం గలవాడని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, మునిసిపల్ వైస్ చైర్మన్ కాజా,కౌన్సిలర్లు వంగనూరు మురళీధర్ రెడ్డి,మునీర్‌లను బెదిరించినట్లు వారు పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారన్నారు. అలాంటి వ్యక్తిని నాడే ఎమ్మెల్యే రాచమల్లు మందలించి ఉంటే నేడు ఇంతటి అనర్థం జరగకపోవునని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాస్ యాదవ్,మాజీ కౌన్సిలర్ బాతుల సుబ్బరాయుడు,టిడిపి నాయకులు 14వవార్డు మస్తాన్ గోలే పాల్గొన్నారు.

ఐఈఐ కడప చైర్మన్‌గా డా.వి.ఆదినారాయణరెడ్డి, గౌరవ కార్యదర్శిగా వెంకటేశ్వర్లు

కడప వైద్యవిభాగం, నవంబరు, ప్రభాతవార్త:

కడప, కర్నూలు జిల్లాల పరిధిలోని ఐఈఐ, కడప లోకల్ సెంటర్ చైర్మన్‌గా డా.వి.ఆదినారాయణరెడ్డి (డీన్ అకాడమిక్స్ అండ్ ప్రొఫెసర్ ఈసీఈ, కేఎస్ఆర్ ఎం కాలేజీ) మరియు గౌరవ కార్యదర్శిగా ఎ.వెంకటేశ్వర్లు (ఫైర్మన్, ఏపీఆర్ గవర్నమెంట్ ఆఫ్ స్కూల్స్, ఏపీ, ప్రొప్రైటర్) బుధవారం ఇన్‌స్టిట్యూ షన్స్ ఆఫ్ ఇంజినీర్స్ కడప లోకల్ సెంటర్‌లో జరిగిన 33వ సాంవత్సరిక సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐఈఐ కడప లోకల్ సెంటర్ నూతన కార్యవర్గ సభ్యులుగా జి.గణేష్, వై.పి.వెంకటరామయ్య, వై.వెంకటసుబ్బారెడ్డి, ఎన్. చౌడప్ప, విజయ భాస్కర్ రెడ్డి, హేమలత, షహనాజ్, రామకృష్ణారెడ్డి, రామ చంద్రరాజు, ఎం.వెంకటేష్ ఎన్నికయ్యారు.

23వ డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం

కడప వైద్యవిభాగం, నవంబరు 1, ప్రభాతవార్త

నగరంలోని 23వ డివిజన్ నాగరాజుపేట నందు బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వైసీపీ నాయకులు డా.సుహైల్ అహ్మద్ పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులతో మాట్లాడి మన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి కోసం చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు తెలిపారు. ఏపీకి జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సీఎం చేయాలని ప్రజలను కోరారు. అనంతరం సుహైల్ అహ్మద్‌ను సన్మానించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమంలో మోనికారెడ్డి

ప్రొద్దుటూరు నవంబర్ 1, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజకవర్గం గోపవరం పంచాయతీ పరిధిలోని ఉప్పాగుయానాది కాలనీలో ప్రొద్దుటూరు టిడిపి ఇంచార్జి డా.జి.వి. ప్రవీణ్‌కుమార్ రెడ్డి సతీమణి మోనికారెడ్డి మంగళవారం భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి టిడిపి మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిన్న కుళ్లాయప్ప, సుబ్బారాయుడు, బ్రహ్మం, రాముడు, అస్సన్, బాబు, శివ, మస్తాన్, రాజు, ప్రొద్దుటూరు మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, రాజుపాలెం మండల కన్వీనర్ ధనరెడ్డి విశ్వనాథరెడ్డి, మాజీ ఎమ్మెల్సి బచ్చల పుల్లయ్య, పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురాంరెడ్డి, ప్రొద్దుటూరు పట్టణ మహిళా అధ్యక్షురాలు భోగాల లక్ష్మి నారాయణమ్మ, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, 14వార్డ్ మస్తాన్ గోలే, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, 37 వార్డ్ పొట్టిపాటి గంగాధర్, కెవి కృష్ణారెడ్డి, మధుబాబు దేవాంగ కమిటీ సభ్యులు, టీఎన్టీయుసి పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు, 40 వార్డ్ లక్ష్మీదేవి, సావిత్రి, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు తమ్మిశెట్టి సురేంద్ర,6 వార్డ్ మైనార్టీ నాయకుడు కమల్ భాష, పూల వెంకటేష్, 34 వార్డ్ గోదిన రాఘవ,8 వార్డ్ కరిముల్లా, 8 వార్డ్ సుర సుర శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రవీణ్ అపరాజిత కుట్రతోనే బెనర్జీపై హత్యాయత్నం

4వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి

ప్రొద్దుటూరు నవంబర్ 1, ప్రభాతవార్త

నందం సుబ్బయ్య హత్య కేసులో ముద్దాయిలుగా ఉన్న వారిని హతమార్చాలన్న ఆలోచనతో నందం సుబ్బయ్య భార్య అపరాజిత, టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి కుట్రలో భాగంగానే బెనర్జీ పై హత్యాయత్నం చేశారని 4వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి విమర్శించారు. మంగళవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి గత పత్రిక సమావేశాలలో ప్రొద్దుటూరు పట్టణంలో మూడు హత్యలు జరగబోతున్నాయని పత్రిక ముఖంగా ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అందులో భాగమే బెనర్జీ పై హత్యాయత్నం అని ఆయన పేర్కొన్నారు 10 రోజుల క్రిందట భరత్ రెడ్డి రామమోహన్ రెడ్డి కలిసి బెనర్జీ పై దాడికి యత్నించారన్నారు. తిరిగి అక్టోబర్ 28న సామాజిక సాధికార బస్సు యాత్ర పనులలో నిమగ్నమై ఉన్న బెనర్జీ ని రోడ్డు వెంట వెంటాడుతూ మడూరు కాలువ దగ్గర అడ్డగించి ఈ ఘాతుకానికి పాల్పడ్డారని విమర్శించారు. బెనర్జీ ఆసుపత్రిలో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రాచమల్లు త్వరలో మెరుగైన వైద్యం అందించేందుకు హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు భరత్ రెడ్డి రాము స్థానిక టిడిపి కార్యాలయం నుండి బయలు బయటికి వచ్చినట్లు సమాచారం ఉందన్నారు పోలీసులు విచారణలో ప్రాంత సీసీ కెమెరాలు తనిఖీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఒక దళిత యువకుడిపై పాశవికంగా దాడి చేసే హత్య యత్నానికి ప్రయత్నిస్తే ప్రతిపక్ష నాయకులు ఖండించకపోవడం బాధాకరమన్నారు. కేవలం నందం సుబ్బయ్య భార్య అపరాజిత ఒత్తిడి మేరకు ప్రవీణ్ రెడ్డి నందన్ సుబ్బయ్య హత్య కేసులో ఉన్న ముద్దాయిలను హతమార్చాలన్నదే ఉందన్నారు. ప్రజా సేవలో ముందుండి ప్రజాభిమానాన్ని పొంది టిడిపి టికెట్ తెచ్చుకోవాలి కానీ ఇలాంటి ఘటనలను ప్రవీణ్ ప్రేరేపితం చేయడంపై ప్రజలు అసహించుకుంటున్నారని పేర్కొన్నారు. నిజంగా బెనర్జీపై దాడి ప్రవీణ్‌కు సంబంధం లేకపోతే ఎందుకు పరారయ్యావని ప్రశ్నించారు పోలీసులు తక్షణమే ప్రవీణ్ ను అరెస్టు చేయాలని నందం సుబ్బయ్య భార్య అపరాజిత నుఅదుపులోకి తీసుకొని విచారించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశంలో వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి, వై రాయపురెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబు బెయిల్‌పై టిడిపి సంబరాలు హాస్యాస్పదం

ప్రొద్దుటూరు నవంబర్ 1, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకు న్యాయ స్థానం మరింత నిర్బంధమైన బెయిల్ మంజూరు చేయడంతో రాష్ట్రంలోని టిడిపి నాయకులు సంబరాలు చేసు కోవడం హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం స్థానిక నాలుగో వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి కార్యాలయంలో ఆయన విలేకరులతో చంద్రబాబు బెయిల్ మంజూరుపై మాట్లాడుతూ బెయిల్ తర్వాత చంద్రబాబు పరిస్థితి పెనంలో నుండి పొయ్యిలో పడ్డట్టు ఉందన్న సామెతను గుర్తు చేస్తుందని వ్యాఖ్యానించారు. న్యాయస్థానం ఐదు రకాలైన షరతులను జోడించి బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలియదా అని ప్రశ్నించారు. ఎన్నటికీ పున్నమి చంద్రుడు కాలేడని చివరకు అమావాస్య చంద్రుడుగానే మిగిలిపోతాడని ఆయన ఎద్దేవా చేశారు. నిజంగా స్కిల్ క్యాం కేసులో చంద్రబాబుకు సంబంధం లేదని న్యాయస్థానం చంద్ర బాబును విడుదల చేసిన నేపథ్యంలో టిడిపి సంబరాలు చేసుకుంటే సమంజసంగా ఉంటుందని ఆయన హితోపలికారు సమావేశంలో కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి కే కొండారెడ్డి రాయపరెడ్డి పాల్గొన్నారు.

బాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ

ప్రొద్దుటూరు రూరల్ నవంబర్ 1, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మాజీ శాసన సభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి, తెదేపా యువనాయకులు నంద్యాల కొండారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం "బాబు ష్యూరిటీ.... భవిష్యత్తుకు గ్యారెంటీ" 1వరోజు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక గోపవరం పంచాయతీలోని భగత్ సింగ్ కాలనీలో ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో లోని పథకాలను వివరిస్తూ, వైసీపీ ప్రభుత్వం చేసే అరాచక పరిపాలనను ప్రజలకు తెలియ జేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు గోపవరం మాజీ సర్పంచ్ అల్లా బకాష్, ద్వారక చర్ల లక్ష్మి రెడ్డి, బచ్చల ప్రతాప్, శంకర్, పీరా, గౌస్, జమాల్ సాహెబ్, షఫీ, దానియేలు, మార్తల వెంకట సుబ్బారెడ్డి, మార్తల రాఘవరెడ్డి,

అన్ని దానాలకన్నా రక్తదానం గొప్పది

– ప్రిన్సిపల్ విశాలి

కలికిరి, నవంబరు, ప్రభాతవార్త:

సమాజంలో అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని జేఎన్‌టీయూ కళాశాల ప్రిన్సిపల్ డా.విశాలి పేర్కొన్నారు. బుధవారం కలికిరి జేఎన్‌టీయూ కళాశాల ఆవరణంలో ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. ఈ కార్యక్రమం యూత్ రెడ్ క్రాస్ వారి సహకారంతో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ విశాలి ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఒక రక్త బిందువు ఒక ప్రాణాన్ని కాపాడుతుందని విద్యార్థులు రక్తదానం చేయడం వల్ల అత్యవసర సమయంలో ఇతరుల ప్రాణాలు కాపాడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.కె.అపర్ణ మాట్లాడుతూ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ద్వారా ఇప్పటికే పలు కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యపరచడంతో పాటు వారిని ఆదుకోవడం జరిగిందని మరోసారి రక్తదాన శిబిరం నిర్వహించడం తమకు ఎంతో సంతృప్తిగా ఉందని అపర్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు రక్తదానం చేయడంతో రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డా.త్యాగరాజు, మెడికల్ ఆఫీసర్ డా.విజయ్‌కుమార్‌రెడ్డి, యూత్ రెడ్‌క్రాస్ సిబ్బంది సురేష్‌కుమార్, ఆర్.ప్రభుదాస్, కె.రజినీకాంత్, రియా కళాశాల వివిధ విభాగ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు, కళాశాల విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఈనెల 8న కలికిరిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం

కలికిరి, నవంబరు, ప్రభాతవార్త:

కలికిరి మార్కెట్ యార్డులో ఈనెల 3వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష హాజరవుతారని ఎంపీడీవో గంగయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీల ప్రజా ప్రతినిదులకు సమాచారం అందించాలన్నారు. అదే విధంగా ప్రజలు తమ సమస్యలు అర్జీల ద్వారా జిల్లా కలెక్టర్‌కు విన్నవించి వాటిని పరిష్కరించుకోవచ్చని ఈ సమాచారాన్ని ప్రజలకు పంచాయతీ కార్యదర్శులు దండోరా వేయించి ప్రజలకు తెలపాలని ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అదే విధంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి సచివాలయాలలోని డిజిటల్ అసిస్టెంట్స్ తప్ప మిగతా సిబ్బంది కార్యక్రమానికి హాజరు కావాలని ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు, మండలంలోని ప్రజా ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మహల్‌లో విచ్చలవిడిగా నాటు సారా విక్రయాలు

– లబోదిబోమంటున్న స్థానిక ప్రజలు, మహిళలు

– స్పందించని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

కలికిరి, నవంబరు, ప్రభాతవార్త:

కలికిరి మండలంలోని మహల్ పంచాయతీలో నాటు సారా విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని బుధవారం మహల్ గ్రామస్తులు కలికిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహల్‌కు పక్క పంచాయతీల నుంచి నాటు సారా తెచ్చి మహల్ ఆసుపత్రి సంతగేటు బాహుదానది పరిసరాల్లో నాటు సారా విక్రయిస్తున్నారన్నారు. దీంతో ఇళ్లలో నుంచి మహిళలు బయటకు రావడానికి ఇబ్బందిగా మారిందన్నారు. నాటుసారా విక్రయాలతో గ్రామాల్లో ఘర్షణలతో పాటు చిన్న చిన్న చోరీలు జరుగుతున్నాయన్నారు. నాటు సారా విక్రయాల గురించి పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదని మహల్ గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. నాటు సారా విక్రయాలపై పోలీసులకు ఫిర్యాదు చేయగా తాము వెంటనే స్పందించి నాటు సారా విక్రయదారులను పట్టుకుంటే తక్షణమే రాజకీయ నాయకులు ఫోన్లు చేస్తారని వారిని అక్కడే విడిచిపెట్టాల్సి వస్తోందని పోలీసులు చెప్పగా నాటు సారా విక్రయాలపై ఫిర్యాదు చేయడానికి వచ్చిన ప్రజలు ఒక్కసారిగా అవాక్కయ్యారు. సమస్యలు చెప్పడానికి స్టేషన్‌కు వస్తే పోలీసులే పట్టించుకోకపోతే ఇంకెవరు పట్టించుకుంటారని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ వెనుదిరిగారు. ఎక్సైజ్ పోలీసు అధికారులు వాల్మీకిపురం పోలీసు స్టేషన్‌కే పరిమితం అవుతున్నారనే ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. కలికిరి మండలంలో ఒక మహల్‌లోనే కాకుండా మిగిలిన పంచాయతీల్లో కూడా ఇదే తంతు నడుస్తోంది. ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి నాటు సారా విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీలోని ప్రజలు, మహిళలు కోరుతున్నారు.

విష జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– మెడికల్ ఆఫీసర్ వెంకట రామయ్య

తంబళ్లపల్లె, నవంబరు, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలోని మారుమూల గ్రామాల్లోని ప్రజలు విష జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్య సూచించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సీజనల్ వ్యాధులైన టైఫాయిడ్, మలేరియా, డయేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఇప్పటికే పలువురు రోగులు విష జ్వరాల బారిన పడినట్లు చెప్పారు. ఎవరికైనా తలనొప్పి, ఒంటినొప్పులు, జ్వరాలు వచ్చిన వెంటనే ముందస్తుగా ఆరోగ్య ఉప కేంద్రాల ద్వారా ఉపశమనం పొందాలని తెలిపారు. వమీ సేవ కోసం 24 గంటలు సిద్ధంగా ఉన్నట్లు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త పరీక్షలతో పాటు అవసరమైన మందులు, మాత్రలు అందుబాటులో ఉండి ఖరీదైన వైద్యం అందిస్తున్నామని రోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

473 మహిళాసంఘాలకు రూ.33 కోట్లు రుణాలు మంజూరు

– ఇండియన్ బ్యాంక్ మేనేజర్ రవికుమార్

తంబళ్లపల్లె, నవంబరు, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని 473 ఐకేపీ మహిళా సంఘాలకు రూ.33 కోట్లు రుణాలుగా మంజూరు చేసినట్లు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ రవికుమార్ తెలిపారు. బుధవారం ఆయన ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం గంగాధర్ సూచనల మేరకు మహిళా సంఘాల గ్రౌండింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలకు ఇచ్చిన రుణాలు సకాలంలో చెల్లించాలని సూ చించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగా ఏర్పడిన సంఘాలకు సైతం రుణాలు పంపిణీ చేయడానికి ముందుకు వచ్చినట్లు చెప్పారు. అదే విధంగా చౌడసముద్రం గ్రామీణ బ్యాంకులో 15సంఘాలకు రూ.కోటిన్నర, ముదివేడు గ్రామీణ బ్యాంకు లో 8సంఘాలకు రూ.1.20 కోట్లు, గుర్రంకొండ గ్రామీణ బ్యాంకులో రూ.కోటి వరకు రుణాలు ఇచ్చినట్లు సీసీలుఆదిలక్ష్మి, భవానీ,బద్రి,అంషీరా బేగం తెలిపారు.

బిజెపిలో నోరుజారితే సస్పెండే...

మదనపల్లె, నవంబర్ 1 ప్రభాతవార్త :

భారతీయ జనతాపార్టీలో క్రమశిక్షణ రాహిత్యానికి పాల్పడితే సస్పెండ్ వేటు తప్పడం లేదు. మదనపల్లెలో ఇటీవల బిజెపికి చెందిన ఓ మహిళా నాయకురాలు, ఓ రాష్ట్ర కార్యవర్గసభ్యులు సస్పెండ్‌కు గురైన విషయం తెలిసిందే. వారం రోజుల క్రితం పట్టణానికి చెందిన మహిళా బిజెపి నాయకురాలు అంజనాచౌదరి పార్టీలో ఉంటూ క్రమశిక్షణ రాహిత్యానికి పాల్పడిందన్న ఆరోపణలపై ఆ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటి ఛైర్మెన్ పాకా వెంకట సత్యనారాయణ ఆమెను పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇది మరువక ముందే జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ ఏవి.సుబ్బారెడ్డిని పార్టీ నుండి రెండురోజుల క్రితం సస్పెండ్ చేయడం జరిగింది. పార్టీలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఉంటూ పార్టీ క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడ్డారన్న ఆరోపణలపై రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ ఛైర్మెన్ సస్పెండ్ చేయడం జరిగింది. పార్టీలో ఇద్దరు నేతలు వారం గడువులోపు పార్టీ నుండి సస్పెండ్ చేయడం పట్ల అన్నమయ్యజిల్లా బిజెపి నాయకుల్లో చర్చినీయాంశమైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా క్రమశిక్షణా పేరుతో ఇద్దరిని వెనువెంటనే సస్పెండ్ చేయడం విశేషం.ఎక్కడా లేని విధంగా భారతీయ జనతాపార్టీలో క్రమశిక్షణ పేరుతో నాయకులపై చర్యలు తీసుకోవడం విశేషం.

వన్యప్రాణుల సంరక్షణకు సహకరించండి

– ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రెడ్డి వరప్రసాద్

తంబళ్లపల్లె, నవంబరు 1, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె, పెద్దమండెం, గుర్రంకొండ అటవీ ప్రాంతాల్లోని వన్యప్రాణుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రెడ్డి వరప్రసాద్ కోరారు. బుధవారం ఆయన తన పరిధిలోని అటవీ ప్రాంతాల్లో పర్యటిచి అడవుల సంరక్షణపై మారుమూల ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ అటవీ ప్రాంతాల్లో విరివిగా నెమళ్లు, జింకలు, అడవి పక్షులు, జంతువులు సంచరిస్తుంటాయని వాటి సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. అటవీ ప్రాంతాల్లోని వన్యప్రాణుల జోలికి వస్తే కఠిన చర్యలు తప్పవని వాటిని సంరక్షించి మన జాతీయ సంపదను పెంపొందించడానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. అడవులలో అక్రమంగా కలప తరలించడం, అడవులకు నిప్పు పెట్టడం చట్టరిత్యా నేరమని ఇలాంటి నేరాలకు పాల్పడితే శిక్షలు తప్పవని హెచ్చరించారు.ఆయనవెంట ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం కక్షసాధింపు తప్ప అభివృద్ధి శూన్యం

జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్

మదనపల్లె, నవంబర్ 1 ప్రభాతవార్త :

వైకాపా ప్రభుత్వం కక్షసాధింపుచర్యలకు పాల్పడుతోందే తప్పా అభివృద్ధిని పూర్తిగా విష్మరించిందని జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి తెలిపారు. బుధవారం రూరల్ మండలంలోని కోళ్ళబైలు గ్రామం బయ్యారెడ్డి కాలనీలో జనంలోకి జనసేన పట్టణ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలతో కలసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపైన కరపత్రాలను పంపిణీ చేశారు. జనసేన పార్టీ, పవన్‌కళ్యాణ్ సిద్దాంతాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్.రాజశేఖర్‌రెడ్డిని చూసి జగన్‌ను గెలిపిస్తే ఆయన కక్షసాధింపులకు మాత్రం పాల్పడుతూ అభివృద్ధిని పట్టించుకోవడం లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కూడా రాజకీయకక్షతోనే అరెస్టు చేసి జైలులో పెట్టించారన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో వైకాపాకు బుద్ధి చెప్పాలని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు రాజారెడ్డి, అడపా సురేంద్ర, జగదీష్, రెడ్డిశేఖర్, జంగాల గౌతం, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయం ప్రకారమే హైవే పనులు జరగాలి

టిడిపి, సిపిఐ నాయకులు డిమాండ్

మదనపల్లె, నవంబర్ 1 ప్రభాతవార్త :

జాతీయ రహదారి నిర్మాణం ప్రజాభిప్రాయం ప్రకారమే పనులు జరగా లని తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి, కొనభాస్కర్ డిమాండ్ చేశారు. బుధవారం అమ్మచెరువుమిట్ట సమీపంలోని కోల్డు స్టోరేజ్ వద్ద వీరు హైవే నిర్మాణ పనులకు సంబంధించి నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌హె చ్ నిబంధనల ప్రకారం సర్వీసు రోడ్డును నిర్మించాల్సిన అధికారులు సర్వీసురో డ్డును నిర్మించకపోగా రోడ్డును పదిఅడుగులు మట్టిని తవ్వి రోడ్డు నిర్మాణం చేస్తున్నారని దీంతో మిట్టప్రాంతంలో ఉన్న ప్రజలకు అసౌకర్యంగా ఉంటుందన్నా రు. ఉన్నతాధికారులు స్పందించి ప్రజలకు సౌకర్యార్థంగా ఉండేలా హైవే నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు తిరు మల, సుధాకర్ నాయుడు, నాగరాజు, టిడిపి నాయకులు యశ్వెరాజ్, డ్యా న్స్ రెడ్డప్ప పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు తెలుగు జాతి మణిరత్నం

తంబళ్లపల్లె, నవంబరు, ప్రభాతవార్త:

తెలుగు రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు ప్రపంచంలో తెలుగు జాతి యావత్తుకు మణిరత్నంగా నిలిచారని ఐటీఐ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ నాగరాజు కొనియాడారు. బుధవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఐటీఐలో అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు పొట్టి శ్రీరాములు గొప్పదనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీల్లో మదనపల్లె జడ్పి విద్యార్థిని ప్రతిభ

మదనపల్లెక్రైం, నవంబర్ 1 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటీలో పోలీస్ అమరవీరుల సంస్మరణా దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో మదనపల్లె జడ్పిహైస్కూల్‌కు చెందిన విద్యార్థి ప్రతిభ చూపినట్లు హెచ్ఎం తెలిపారు. జడ్పిహైస్కూల్ పదవ తరగతి చదివే రయీసా అంజుం అనే విద్యార్థిని వక్తృత్వ పోటీల్లో పాల్గొని తృతీయ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా రయీసా అంజుంకు బహుమతిగా రూ.2వేలతో పాటు ప్రశాంసా పత్రాన్ని అందజేశారు. దీనిని పురష్కరించుకొని బుధవారం పాఠశాల ఆవరణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థినికి హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. ప్రతి విద్యార్థి అంజుమ్‌ను ఆదర్శంగా తీసుకొని పోటీల్లో పాల్గొని ప్రతిభను కనపరచాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన వేమన సతీష్

రాజంపేట అర్బన్, నవంబరు 1 ప్రభాతవార్త

తానా మాజీ అధ్యక్షులు, తెలుగుదేశంపార్టీ రాజంపేట నియోజకవర్గ నేత వేమన సతీష్ బుధవారం తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును కలిశారు. రాజమండ్రి జైలు నుంచి ఉండవల్లిలోని నివాసానికి తెల్లవారుజామున చేరుకున్న చంద్రబాబును వేమన సతీష్ కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ప్రతీకార కక్ష్యపూరిత రాజకీయాలతో అరాచక పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని స్పష్టం చేశారు. అదేక్రమంలో జగన్ సర్కార్ పట్ల ఉన్న వ్యతిరేకత రోజు రోజుకు ఏ స్థాయిలో పెరుగుతుందో వచ్చే ఎన్నికలే చెబుతాయన్నారు.రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

స్కూటర్ ఢీకొన్న బస్సు

ఒకరు మృతి, మరొకరికి గాయాలు

చిట్వేలి, నవంబరు 1 ప్రభాతవార్త

చిట్వేలి మండలం బి.కొత్తపల్లె గ్రామం ఎం.రాచపల్లె క్రాస్‌వద్ద బుధవారం ఉదయం ఆర్‌టిసి బస్సు స్కూటర్‌ను ఢీకొన్న సంఘటనలో ఇరువురు వ్యక్తులకు గాయాలు కాగా ఒకరు మరణించినట్లు మరొకరు చికిత్స పొందినట్లు సమాచారం. చిట్వేలి ఎఎస్ఐ వెంగయ్య తెలిపిన వివరాల ప్రకారం రాజంపేట డిపోకు చెందిన ఎపి 30యుఎం 1443 బస్సు రాజంపేట నుండి నెల్లూరుకు వెళుతుండగా మండల పరిధి ఎం.రాచపల్లె గ్రామానికి చెందిన చొక్కరాజు వెంకటసుబ్బరాజు(64), ఉమ్మలరాజు కనకరాజు(55) పల్సర్ మోటారుబైకులో చిట్వేలికి వస్తున్న క్రమంలో ప్రధాన రహదారిలోకి ప్రవేశిస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వెంకటసుబ్బరాజును మెరుగైన చికిత్స కోసం తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి హుటాహుటిన తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం సమయంలో మరణించారని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం వేడుకలు

మదనపల్లె, నవంబర్ 1 ప్రభాతవార్త :

దేశంలోనే మొట్టమొదటి భాషా ప్రయుక్త రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ స్పష్టం చేశారు. ఏపి అవతరణ దినోత్సవాన్ని పురష్కరించుకొని బాస్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పిటిఎం శివప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం, సమానత్వం, కుల నిర్మూళన లక్ష్యంగా అలుపెరగని పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్తగా పొట్టి శ్రీరాములను కొనియాడారు. పొట్టి శ్రీరాములు 56రోజులు పాటు నిరాహారదీక్ష చేసి, ప్రాణాలు అర్పించారని తెలిపారు. నేటి యువతరం పొట్టి శ్రీరాములు స్ఫూర్తిని, త్యాగాన్ని కీర్తించుకోవాలన్నారు.కార్యక్రమంలో ముత్యాలమోహన్, సొన్నికంటి రెడ్డప్ప, గిన్నెల మనోహర్‌రెడ్డి, రాయల్‌సూర్య, పెద్దపాళెం రవిశంకర్, బురుజు రెడ్డిప్రసాద్, క్రాంతి, తెట్టు శ్రీనివాసులు, శ్రీకాంత్, హైదర్‌వల్లీ, వెంకటేష్, లక్ష్మీనారాయణ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం

పీలేరు, నవంబరు 01 ప్రభాతవార్తః

కలకడ మండల పరిషత్ కార్యాలయంలో శ్రీపొట్టి శ్రీరాములు గారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పూలమాలవేసి నివాళులు అర్పించారు. 1952 అక్టోబరు 19న పొట్టి శ్రీరాములు నిరాహారదీక్ష చేసి 1953 డిసెంబరు 15న కన్నుమూశారు. హింస జరగడంతో అప్పట్లో ఉన్న ప్రధాని నెహ్రూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. ఆవిధంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని అందుకు కషిచేసిన శ్రీపొట్టి శ్రీరాములుకి మనమందరం ఘన నివాళులు అర్పించాలని, స్మరించుకోవాలని మన రాష్ట్ర మంతటా ఒక వేడుకలా బుధవారం పండుగ చేసుకుంటారని ఎంపీపీ శ్రీదేవిరవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పరమేశ్వరరెడ్డి, ఈఓపీఆర్డీ లతీఫ్‌ఖాన్, ఏపీఓ చెన్నకేశవులు, జూనియర్ అసిస్టెంటు బాష, సెక్రటరీ నాగభూషణ , ఎంపీడీఓకార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

పీలేరు, నవంబరు 1 ప్రభాతవార్తః

ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మన ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన గొప్ప మహోన్నత వ్యక్తి ఆర్యవైశ్య ముద్దుబిడ్డ అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బుధవారం పీలేరు ఆర్యవైశ్య సంఘం వాసవిక్లబ్ గ్రేటర్, వాసవికవుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో అమరజీవి ఆత్మశాంతి కోరుతూ నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో కూనా సత్యనారాయణశెట్టి, కేసర్ల బాలసుబ్రమణ్యం, రేవూరి సుదీర్, దేవతి రవికుమార్, సోమిశెట్టి సురేష్‌బాబు, పామిడి జయచంద్ర, జూటూరు అరవిందబాబు, ఆమూరి శివఫణేష్, ఆమూరి మహీధర్, శంకర్నాథ్, బాలాజీ, సత్య, చింతల వంశీధర్, పామిడి మల్లికార్జునశెట్టి, తిరుపాలయ్య, హరీష్, రమేష్, రాచపల్లి అనిల్, శరత్, దేవతి, ఆంజినేయులు శెట్టి తదితరులు పాల్గొన్నారు.

పండ్లతోటల పెంపకంపై రైతులు మక్కువ చూపాలి

పీలేరు, నవంబరు 01 ప్రభాతవార్తః

పండ్లతోటలపై రైతులు ఆసక్తి చూపాలని ఉపాధిహామీ ప్రాజెక్టు ఎగ్జిగూటివ్ ఎన్‌పీఎం మహేశ్వరరెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని దొడ్డిపల్లె, రేగళ్లు గ్రామాలలో జరుగుతున్న మామిడి చెట్ల పెంపకాన్ని పరిశీలించారు. ఉపాధిలో పండ్ల తోటలు బాగున్నాయని సంతప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీచేసి రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరు మెరుగుపరుచుకోవాలన్నారు. 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి చెరువులు, పంటలు, కాలువలు, రైతులకు ఉపయోగపడే పనులు గుర్తించి గ్రామ సభల్లో ఆమోదించి ప్రతిపాదనలు పంపాలన్నారు. ఏపీఓ మహేశ్వర్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో టిబి రోగులను దత్తత

మదనపల్లెక్రైం, నవంబర్ 1 ప్రభాతవార్త :

మదనపల్లె జడ్పిహైస్కూల్‌లో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినత్సవం సందర్భంగా వాసవీక్లబ్ ఆధ్వర్యంలో పోట్టి శ్రీరాముల విగ్రహానికి పూలమాల నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా టిబి రోగుల దత్తత కార్యక్రమం నిర్వహించారు. వాసవీక్లబ్ దాతలసహకారంతో ఆరునెలల పౌష్టికాహారాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ వి.వెంకటేష్‌బాబు, సూపరింటెండెంట్ పద్మాంజలీదేవి, ఫణికుమార్, నరేంద్రకుమార్, అశోక్‌కుమార్, లక్ష్మీపతి, అనీల్‌కుమార్, శ్రీనాథ్, మునికిషోర్, శ్రీకాంత్, శేఖర్, విజయకుమార్, మునిరాజ, సంతోష్, వినయ్‌కుమార్, వాసవీక్లబ్ వనిత,జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి కిసాన్‌మోర్చ అధ్యక్షులుగా జయప్రకాష్‌నారాయణవర్మ

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 1 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గానికి చెందిన మాజీ మార్కెట్‌కమిటి ఛైర్మన్, బిజెపి నాయకులు జయప్రకాష్‌నారాయణవర్మకు కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షులుగా ఎంపికైనట్లు జయప్రకాష్‌వర్మ బుధవారం విలేకరులకు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయిలోకేష్ నియామకపత్రాన్ని అందజేశార ని జయప్రకాష్‌వర్మ తెలిపారు. ఈ సందర్భంగా జయప్రకాష్‌వర్మ మాట్లాడుతూ తనకు దక్కిన ఈ పదవిని పూర్తిస్థాయిలో శక్తివంచన లేకుండా పార్టీకి పనిచేస్తానని, రాష్ట్ర నాయకత్వం, జిల్లా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి ప్రధాన మంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వర్మ తెలిపారు.

ఘనంగా అయ్యప్ప గ్రామోత్సవం

గాలివీడు, నవంబర్ 1(ప్రభాతవార్త):

మండల కేంద్రమైన గాలివీడులో శ్రీ మణికంఠ అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం నుంచి ప్రముఖ ప్రసిద్ధిగాంచిన గండిమడుగులో పుణ్యస్నానమాచరించి అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహాన్ని గాలివీడు పురవీధుల్లో మేళతాళాలతో ఊరేగింపు చేశారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలలు ధరించిన అయ్యప్పస్వాములు, గురుస్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొని గండిమడుగు నుంచి గేటు కుమ్మరపల్లి పెద్దచెరువు కట్ట ఆంజనేయస్వామి ఆలయం వద్ద గల అయ్ప్పు మందిరం వరకు అయ్యప్ప మాలధారులు అయ్యప్పస్వామి సేవలో పాల్గొన్నారు. అయ్యప్ప కన్నెస్వాములు అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి గ్రామోత్సవంలో మాలధారులు అయ్యప్ప భక్తి పాటలు పాడుతూ ముందుకు సాగారు. అయ్యప్ప గ్రామోత్సవం సందర్భంగా పట్టణం సందడిగా మారింది.

17న మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభలు

రామాపురం, నవంబరు, ప్రభాతవార్త

మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుమిత్ర అన్నారు. బుధవారం రామాపురంలో ఆమె కరపత్రాలను విడుదల చేశారు. ఈ స

మైనర్ బాలికను తల్లికి అప్పగించిన పోలీసులు

ప్రొద్దుటూరు క్రైం, నవంబరు, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు టౌన్ కోర్టు కాంప్లెక్స్ దగ్గర సాయంత్రం 6 గంటల సమయంలో ఒంటరిగా కూర్చొని ఉన్న నవ్య(11) అనే బాలిక కలమల మండలం థర్మల్ గ్రామం తల్లి లక్ష్మీదేవి తన కుమార్తె నవ్యను ఎర్రగుంట్లలోని తన పెద్దమ్మ వద్ద వదిలి చదివిస్తున్నారు. ఎర్రగుంట్ల నుంచి సొంత ఊరుకు వచ్చిన బాలికను తల్లి మంగళవారం మధ్యాహ్నం బస్సు ఎక్కించి పంపారు. బాలిక ఎర్రగుంట్లలోని తన పెద్దమ్మ ఇంటి వదద నుంచి ఎవరికి చెప్పకుండా బస్సు ఎక్కి ప్రొద్దుటూరులో ఉన్న తనకు ఇష్టమైన పెదనాన్న కూతురు హాస్టల్లో ఉండగా అక్కడకు వెళ్దామని బస్సు దిగింది. హాస్టల్ ఎక్కడుందో తెలియక తిరుగుతూ స్థానిక కోర్టు కాంప్లెక్స్ వద్ద ఒంటరిగా కూర్చొని అయోమయంలో ఉండగా 3వ పట్టణ కోర్టు పీసీ పవన్ విధుల నుంచి తిరిగి వెళ్తుండగా ఒంటరిగా ఉన్న బాలికను గమనించి మాట్లాడగా తను సరిగా సమాధానం చెప్పలేక బయపడుతూ ఉంది. కానిస్టేబుల్ బాలికకు ధైర్యం చెప్పి 3వ పట్టణ పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి మహిళా పోలీసుల ద్వారా విచారించగా బాలిక సరిగా సమాధానం చెప్పలేదు. బాలిక ఫొటో స్థానిక వాట్సాప్ గ్రూప్‌లో పంపగా గుర్తించిన థర్మల్ గ్రామస్థులు తల్లి లక్ష్మీదేవికి చెప్పగా తల్లి బంధువులు పోలీసు స్టేషన్‌కు వచ్చి బాలికను గుర్తించారు. బాలిక కూడా తల్లిని గుర్తించడంతో పోలీసులు బాలికను తల్లికి అప్పగించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

లక్కిరెడ్డిపల్లె, నవంబరు 1, ప్రభాతవార్త:

అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని మరువలేమని మండల విద్యాశాఖాధికారి ఎం.చక్రే నాయక్ అన్నారు. బుధవారం స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు త్యాగాల్ని గుర్తు చేసుకున్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించిన మహనీయులని కొనియాడారు. మండల విద్యాశాఖాధికారి చక్రే నాయక్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. పొట్టి శ్రీరాములు 58 రోజులు నిరవదిక నిరాహారదీక్ష చేసి అసువులు బాసారని ఆ మహనీయుని పోరాట స్ఫూర్తిని కొనియాడారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంకటరామిరెడ్డి, ఏపీయూఎస్ జిల్లా అధ్యక్షులు ఎం.నరసింహులు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

పశువిజ్ఞాన బడి..

రామాపురం, నవంబరు 1, ప్రభాతవార్త:

మండలంలోని కల్పనాయని చెరువు గ్రామం మూగిరెడ్డిగారిపల్లెలో బుధవారం పశువిజ్ఞాన బడికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డైరెక్టర్ డి.మాలకొండయ్య హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పశువుల పట్ల జాగ్రత్తలు, మెళకువలు పాటించాలన్నారు. ప్రస్తుతం పశుసంవర్ధకశాఖలో అమలులో ఉన్న నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ గురించి వివరంగా రైతులకు తెలిపారు. అలాగే ఆర్‌బీకేలో ఉన్న టీఎంఆర్ దాణా, మెనరల్ మిక్చర్, పశు దాణా తదితర శాఖాపరంగా అందుబాటులో ఉన్న స్కీమ్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నీలకంఠారావుపేట పశువైద్యాధికారి డా.సరోజ, కీర్తనలు మాట్లాడుతూ గ్రామాల్లో పశు పెంపకం దారులకు రైతు భరోసా కేంద్రంలో గ్రామ పశువైద్య సహాయకులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటటారని వారి సేవలను రైతులు సమగ్రంగా వినియోగించుకోవాలని తెలిపారు. పశువిజ్ఞాన బడి కార్యక్రమం ద్వారా 34 ఆవులు, 12 బర్రెలు, 240 గొర్రెలు, మేకలకు వైద్యం అందించడం జరిగిందన్నారు. అనంతరం కల్పనాయని చెరువు ఆర్‌బీకేని, గువ్వల చెరువు వెటర్నరీ పశువైద్యశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో గువ్వల చెరువు పశువైద్యాధికారి డా.ఎం.విష్ణువర్ధన్‌రెడ్డి, విర్బాక్ కంపెనీ పశు సంవర్ధక సహాకులు గణేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీఎండీసీ ఆసుపత్రిలో సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ఓబులవారిపల్లె, నవంబరు 1, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం మంగంపేట ఏపీఎంబీసీఎస్ సంస్థ ద్వారా నిర్వహిస్తున్న ఏపీఎండీసీ ఆసుపత్రి వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి మేనేజర్ చిన్‌రెడ్డి అశోక్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఏపీఎండీసీ మోడల్ ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి వందకు పైగా ఓపీ ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించారు. వారికి ఆయా జబ్బులకు సంబంధించి మందులను పంపిణీ చేసి వైద్య సేవలు అందించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజల కోసం ఏపీఎండీసీ సంస్థ ద్వారా ఉచిత వైద్య సేవలను లక్షల రూపాయలు సంస్థ నిధులు ఖర్చు చేస్తోందని ఈ అవకావాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో వైద్యులు సుమతి రామసుబ్బారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కేశవరావు, సోదర వైద్య సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్ పెంచలయ్య, ఆసుపత్రి బృందం దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీలో పనులు గుర్తించాలి

దువ్వూరు, నవంబరు 1, ప్రభాతవార్త:

మండలంలోని 23 గ్రామ పంచాయతీల్లో క్షేత్రస్థాయి సిబ్బంది రాబోయే రోజుల్లో ప్రజలకు, రైతులకు అవసరమైన పనులు గుర్తించి ప్రణాళిక తయారు చేయాలని ఉపాధి హామీ ఏపీవో వసంతరావు అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా పక్కా గృహాలు నిర్మించుకున్నచోట ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించిందని వాటిని కూడా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీకి సంబంధించి క్షేత్రస్థాయి సిబ్బంది వద్ద 7 రకాల రికార్డులుంటాయని వాటిని పూర్తిగా నమోదు చేయాలన్నారు. అనంతరం గ్రామాల వారీగా ఉపాధి హామీ పనులపై సమీక్ష జరిపారు.ఈ సమీక్షలో ఈసీ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

ఎంపీటీసీలు అసమ్మతిగా ఉన్నారనడం అవాస్తవం

వేంపల్లె, నవంబరు 1, ప్రభాతవార్త :

మండలంలో వైఎస్ఆర్‌సీపీ ఎంపీటీసీలు అసంతృప్తిగా ఉన్నారని అనడం అవాస్తవం అని వేంపల్లె వైఎస్ఆర్‌సీపీ ఎంపీటీసీలు పేర్కొన్నారు. బుధవారం వేంపల్లెలోని వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. వేంపల్లెలో ఉన్న వైఎస్ఆర్‌సీపీ ఎంపీటీసీలు అసంతృప్తిగా ఉంటూ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారని ఒక పత్రికలో వార్తలు రాయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మిగాయత్రి, ఎంపీటీసీలు కటిక చంద్రశేఖర్‌రెడ్డి, మణిగోపాలరెడ్డి, రాజ్‌కుమార్, కొండయ్య, భారతి, బాబాషరీఫ్, హబీబుల్లా, బ్రహ్మయ్య, రహంతుల్లా ఖాన్, కోఆప్షన్ సభ్యుడు అసానయ్య, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష నిరుపేదలకు రక్ష

ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, నవంబర్ 1 ప్రభాతవార్త :

జగనన్న ఆరోగ్యసురక్ష నిరుపేదలకు రక్షణ కవచంలాంటిదని ఎమ్మెల్యే నవాజ్ బాషా తెలిపారు. బుధవారం మున్సిపాలిటి పరిధిలోని 21వ వార్డు దక్నీపేట సచివాలయ పరిధిలో గలమున్సిపల్ ఉర్దూ ఉన్నత పాఠశాల నందు, పదవ వార్డు నిమ్మనపల్లె సచివాలయ పరిధిలో గల ప్రభుత్వం బాలికల హైస్కూల్ నందు జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యక్యాంపులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరికి వైద్యం అందించాలన్న లక్ష్యంతోనే జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు. అన్ని రకాల వ్యాధులకు సురక్ష క్యాంపుల్లో పరీక్షలు నిర్వహించి మెరుగైన ఆరోగ్యం కోసం ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నిరుపేదలు ఈ వైద్యక్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం పెద్దపీట వేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపిన ఆదరించి మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. అనంతరం ఆరోగ్య హెల్త్‌కార్డులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యేకు వైసిపి నాయకులు ఇర్ఫాన్‌ఖాన్, సుగుణ ఆంజినేయులు బాణసంచాపేల్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీల, కౌన్సిలర్లు ఆర్‌వి.శివారెడ్డి, మేస్త్రీ శ్రీనివాసులు, సుగుణ, నాయకులు షరీఫ్, ఫర్జానా రఫి, సుధాకర్, శారదారెడ్డి, డిఈ శిరీష తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా తెదేపా కార్యాలయం ప్రారంభం

- 4వేల మందికి పైగా పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు
- హాజరైన పలువురు జిల్లా ముఖ్య నాయకులు

పులివెందుల, నవంబరు 1, ప్రభాతవార్త :

పులివెందుల నియోజకవర్గంలో నూతన తెదేపా కార్యాలయ ప్రారంభోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) పిలుపు మేరకు నియోజకవర్గం నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున హాజరయ్యారు. కార్యాలయంలో ఉదయం వేద పండితుల సమక్షంలో శ్యామలచండీ యాగం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం తెదేపా అధినేత చంద్రబాబునాయుడుకు బెయిల్ రావడంతో టీడీపీ శ్రేణులు మరింత ఉత్సాహంతో నూతన కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. బీటెక్ రవి దంపతులు యాగం నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భోజన విందు కార్యక్రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరారెడ్డి, వేముల మండలం గొందిపల్లె నుండి కాన్వాయ్‌గా పది వాహనాలలో తరలివచ్చారు. ప్రతి మండలం నుండి కూడా తెలుగు తమ్ముళ్ల పెద్దఎత్తున పాల్గొన్నారు. దాదాపు 4వేల మంది అభిమానులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు. జమ్మలమడుగుకు చెందిన మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, దేవగుడి భూపేష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి, సీఎం సురేష్‌నాయుడు, బద్వేలు తెదేపా నాయకులు రుత్విక్‌రెడ్డి, కమలాపురం నాయకులు పుత్తా లక్ష్మిరెడ్డి, రాజుపాలెం ఆజీ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఛైర్మన్ ముక్తియార్, గ్రంథాలయ మాజీ ఛైర్మన్ రమణారెడ్డి, రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పేర్ల పార్థసారథి రెడ్డి, విశ్వనాథరెడ్డి, మద్దూరి వెంకటరామిరెడ్డి, తూగుట్ల మధుసూధన్‌రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

పులివెందుల రూరల్, నవంబరు 1, ప్రభాతవార్త :

ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు బుధవారం పులివెందులలో ఘనంగా నిర్వహించారు. మార్కెట్‌యార్డు ఆవరణలో ఛైర్మన్ చిన్నప్ప, వైస్‌ఛైర్మన్ సర్వోత్తమరెడ్డిలు అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర సాధన కోసం 56రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు పొట్టిశ్రీరాములు అని కొనియాడారు.కార్యక్రమంలో చీనీ రైతులు, మార్కెట్ కమిటి సిబ్బంది పాల్గొన్నారు.

కడప జిల్లాలో కరువు కనిపించలేదా?

వేంపల్లె, నవంబరు 1, ప్రభాతవార్త :

వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో కరువు మండలాలను ప్రకటించడంలో ఆలస్యం చేయడమే కాకుండా అన్యాయం చేసిందని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కర్ణాటక ప్రభుత్వం సెప్టెంబరు 24నే కరువు ప్రాంతాలను ప్రకటించిందన్నారు. కేంద్రం అధికారుల బృందం రాష్ట్రానికి వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన కూడా చేసి వెళ్లిందన్నారు. కానీ జగన్ ప్రభుత్వం అక్టోబరు 31న కరువు మండలాలను ప్రకటించిందన్నారు. రాష్ట్రంలోని 1జిల్లాల్లోని 440మండలాల్లో వర్షపాతం తగ్గిన కారణంగా కరువులో చిక్కుకున్నాయని తెలిపారు. కానీ వైకాపా ప్రభుత్వం కేవలం 7 జిల్లాల్లోని 103 ండలాల్లో మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించి రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేసిందన్నారు. కడప జిల్లాలో 36 మండలాలకు గాను 35మండలాల్లో తక్కువ వర్షపాతం నమోదైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలపై పున:సమీక్ష చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రంలో పులివెందుల అసెంబ్లీ కాంగ్రెస్ సమన్వయ కమిటి సభ్యుడు తిరుపేల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు రమేష్, బాలం సుబ్బరాయుడు, సమన్వయ కమిటి సభ్యుడు ఉత్తన్న, తదితరులు పాల్గొన్నారు.

కడప నగరానికి భారీ నీటిసరఫరా పథకానికి 572.76 కోట్లతో టెండర్లు

ప్రజా ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ

రాజంపేట అర్బన్, నవంబరు 1 ప్రభాతవార్త

వార్త
కడప నగరానికి
రూ. 570 కోట్లతో బృహత్తర నీటిపథకం
అమృత్ పథకంతో కడప ప్రజలకు తీరనున్న అత్యంత నీటి సమస్య

కడప నగర పరిధిలోని ప్రజలకు 30 ఏళ్ల నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపకల్పన చేసిన భారీ మంచినీటి సరఫరా పథకం పనుల్లో మొదటి అడుగు పడింది. బుధవారం 572.76 కోట్ల వ్యయంతో మంచినీటి పథకానికి సంబంధించిన టెండర్లను ప్రజా ఆరోగ్యశాఖ నోటిఫికేషన్ ప్రకటించింది. ఈ మేరకు ప్రజా ఆరోగ్యశాఖ సూపరింటెండెంట్ ఇంజనీరు శ్రీనాథ్‌రెడ్డి టెండరు ఉత్తర్వులను జారీ చేశారు. కడప నగరానికి బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ నుంచి నీటిని అందించే పథకాన్ని 2 ప్యాకేజిలుగా విభజించారు. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అమృత్ పథకం కింద ఈ పథకాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మొదటి ప్యాకేజిని 462 కోట్ల వ్యయంతోను, రెండో ప్యాకేజి 110.76 కోట్ల వ్యయంతోను టెండర్లు పిలిచారు. టెండర్లలో పాల్గొనేందుకు ఈనెల 16 చివరిగడువుగా టెండరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ మేరకు పబ్లిక్‌హెల్త్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు టెండర్ల ప్ర క్రియను పర్యవేక్షిస్తున్నారు. 'వార్త' దినపత్రికలో కడప నగరానికి భారీ నీటి పథకం ఏర్పాటు చేస్తున్నట్లు గతనెల 23న ప్రత్యేక కథనాన్ని ప్రచురిం చిన విషయం తెలిసిందే.

ఘనంగా పొట్టి శ్రీరాములుకు ఘనంగా నివాళులు

రాజంపేట అర్బన్, నవంబరు 1 ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ దీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు రాష్ట్రం కోసం చేసిన కృషి సువర్ణక్షరాలతో నిలిచి ఉంటుందని జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆంధ్ర రాష్ట్ర అవరతణ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డితో కలిసి పొట్టి శ్రీరాములు విగ్రహానికి నిలువెత్తు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు సనిశెట్టి నవీన్‌కుమార్, మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు యేల్పూరు అశోక్‌కుమార్, బొగ్గరపు రాజేష్, రామక్రిష్ణ, వైసిపి బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శి నల్లబోతుల ఈశ్వరయ్య, క్రిష్ణారావు పాల్గొన్నారు.

బాల్యవివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

కలెక్టర్ గిరీష పిఎస్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాష, ఎస్పీ కృష్ణారావు

రాయచోటి, నవంబరు 1, ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లాలో బాల్య వివాహాలు పూర్తిగా నివారించి జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని నారాయణ కళ్యాణ మండపంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణపై తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈఓలు, సిడిపిఓలు, అంగన్వాడి సూపర్వైజర్లు, అంగన్వాడి వర్కర్లు, డ్వాక్రామహిళలకు ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ....బాల్య వివాహాల వల్ల అమ్మాయి, అబ్బాయి జీవితం నాశనం అవుతుందని తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. సచివాలయాల పరిధిలోని మహిళా పోలీసులు, పంచాయతీ సెక్రటరీలు, ఏఎన్ఎంలు, బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎన్జీవోలు బాల్య వివాహాలు అధికంగా జరిగే ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కల్పించి వివాహం చేసుకోబోయే అమ్మాయిలకు అబ్బాయిలకు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. అమ్మాయిల డ్రాప్ అవుట్ లిస్టుపై ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆర్డీవోలు, తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఐసిడిఎస్, వైద్యాధికారులు, విద్య శాఖ అధికారులు సమన్వయంతో ప్రతి నెల క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ వారి నివేదిక ఆధారంగా ఈ మధ్య కాలంలో అన్నమయ్య జిల్లాలో 18 సంవత్సరాలు తక్కువ వయసు ఉన్న ప్రెగ్నెంట్ వుమన్ 350 మంది ఉన్నారని ఎప్పుడైతే 18 సంవత్సరాల లోపు ప్రెగ్నెన్సీ ఉమెన్ లేరని గుర్తించినప్పుడు చాలా వరకు బాల్య వివాహాలను నివారించిన వారమవుతామన్నారు. రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.... బాల్య వివా హాలు నివారించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖతో పాటు వివిధ శాఖల భాగస్వామ్యంతో అనేక కార్యక్రమాలను చేపడుతోందని ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు ఎవరి దృష్టికి వచ్చిన హెల్ప్ లైన్ నంబర్ల ద్వారా వెంటనే సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ భాష మాట్లాడుతూ.... బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ.... బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి సహకరించాలన్నారు.ఎపి పోలీస్ హెల్ప్ లైన్100 ఉమెన్ హెల్ప్ లైన్ : 181 సాధారణ హెల్ప్ లైన్ : 112 కు ఫోన్ చేయాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు బేటి బచావో బేటి పడావో పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటేశ్వర్లు,రాయచోటి, మదనపల్లె, రాజంపేట, ఆర్డీవోలు రంగస్వామి, మురళి, రామకృష్ణారెడ్డి, ఐసిడిఎస్ పిడి ధనలక్ష్మి, తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు, సిడిపివోలు, అంగన్వాడి టీచర్లు, అంగన్వాడి వర్కర్లు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు

ఆర్ఆర్‌పురంలో జగనన్న సురక్ష

ఎంతోమంది పేదలకు ఉచిత వైద్యసేవలు

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 1 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని రాఘవరాజపురం గ్రామంలో బుధవారం ఆర్‌వి రమణ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, ఉప మండలాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని కోట్లాది మంది ప్రజలకు ఉచిత వైద్యసేవలను అందజేయడంలో జగన్‌మోహన్ రెడ్డి సర్కార్ అద్భుతంగా పనిచేస్తున్నదని, పూర్తిస్థాయిలో వైద్యసేవలకు దోకా లేదని, దేశ చరిత్రలో ఇంతటి మహత్కర ఉచిత వైద్యశిబిరాలు ఎక్కడా లేవని అన్నారు. నిరుపేదలకు ఉచిత వైద్యసేవలు అందజేసి ఇంటివద్దకే వైద్యసేవలను పొందుపరుస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, సర్పంచ్ ఆర్‌వి రమణ, గ్రామస్థులు దొంతిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, దొంతిరెడ్డి రాజారెడ్డి, దొంతిరెడ్డి సుబ్బమ్మ, ఎంపిడిఒ జాషువా, కంటివైద్య నిపుణులు పోలిచెర్ల ఓబులేశు, డాక్టర్ రమేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

రైతు ముంగిటకే ప్రభుత్వ సేవలు

- రైతులకు విజ్ఞాన కేంద్రాలుగా వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాలు
- లక్కిరెడ్డిపల్లె మండలం కురునూతలలో ఆర్‌బీకే ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

లక్కిరెడ్డిపల్లె, నవంబరు 1, ప్రభాతవార్త:

జగన్ ప్రభుత్వం రైతు ముంగిటకే ప్రభుత్వ సేవలను అందిస్తోందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లె మండలం కురునూతులలో నూతన వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్ర భవనం ప్రారంభంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్య, సర్పంచ్ రమణయ్య, ఎంపీటీసీ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ విజయ భాస్కర్‌రెడ్డిలతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నారన్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లో రైతుల ముంగిటకు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించేందుకు వీలుగా రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలు, మందులను అందించడం జరుగుతోందన్నారు. వ్యవసాయాధికారులు అందుబాటులో ఉండి రైతులకు అవసరమైన సలహాలు, సూచనలతో పాటు ఇతర సేవలను కూడా అందించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్య, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్‌లు వెంకట నారాయణరెడ్డి, రమణయ్య, సిద్దక నాగిరెడ్డి, ఎంపీటీసీలు జగన్‌మోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్‌లు రాజారెడ్డి, సంజీవరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు కొండారెడ్డి, దియ్యల సుబ్బయ్య, నారాయణరాజు, ఉప్పు శ్రీను, జయరా